జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 5 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7

# ప్రజావాణిలో వినతుల వెల్లువ

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4, ప్రజాజ్యోతి*



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో గల ఐడిఒసి కార్యాలయంలో జిల్లాలోని పలువురు బాధితులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..

మిగతా 2 లో...



# భద్రాద్రిలో కార్తీకశోభ...

- పవిత్ర గోదావరిలో భక్తుల పుణ్యస్నానాలు
- శివాలయంలో కార్తీక పూజలు
- వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

భద్రాద్రి పుణ్యక్షేత్రంలో కార్తీకశోభ సంతరించుకుంది. కార్తీకమాసంలో వచ్చే తొలి సోమవారం కావడంతో మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పవిత్ర గోదావరి నదీతీరానికి చేరుకుని గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గోదావరి ఒడ్డున కార్తీకదీపాలను వెలిగించి వాటిని నదీ ప్రవాహంలో వదిలి గోదారమ్మకు పూజలు చేశారు. మహిళా భక్తులతో పాటు నవదంపతులు, అయ్యప్పదీక్షాపరులు పెద్ద ఎత్తున గోదావరి నదీతీరానికి చేరుకోవడంతో నదీతీరం భక్తులతో పులకించింది. కార్తీకమాసం సందర్భంగా మహిళలు, భక్తులు శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శివాలయంలో కార్తీక పూజలు నిర్వహించి దీపాలు ఆలయ ఆవరణలో వెలిగించి భక్తిని చాటుకున్నారు.

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

# హోటల్స్, లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు

## న్యాయమూర్తి భానుమతి




*కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన క్యాంపెన్ లో భాగంగ సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి స్థానిక కొత్తగూడెం లోని సూపర్ బజార్ ఏరియాలో ఉన్న రెసిడెన్షియన్స్ హోటల్స్, లాడ్జిను ఆకస్మిక తనికి నిర్వహించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనికిలో కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెందు రాజమల్లు పాల్గొన్నారు.

# ఏనుగు దాడిలో.. భద్రాద్రి వాసి మృతి

*భద్రాచలం టౌన్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:*



ఏనుగు దాడిలో భద్రాద్రి జవాన్ మృతి చెందిన ఘటన అస్సాం రాష్ట్రం లో సోమవారం చోటు చేసుకుంది .వివరాల ప్రకారం భద్రాచలానికి చెందిన కొంగ సాయి చంద్రరావు గత పది సంవత్సరాలుగా నాయబ్ సుబేదార్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం నామ్ గావ్ టీ ఎస్టేట్ రెండో కంటోన్మెంట్ అంరీ బారిలో నడుస్తుండగా వీరిపై ఒక్కసారిగా ఏనుగుల సమూహం దాడికి ప్రయత్నించాయి.దాడిలో ఓ ఏనుగు బలంగా తన కాలితో తొక్కగా అక్కడిక్కడే మృతి చెందాడు .మృతి చెందినజవాన్సాయిచంద్రరావుమృతదేహాన్నిఆర్మీఅధికారులుభద్రాచలం తీసుకోని రానున్నారు .దింతో సాయి చంద్ర రావు కుటుంబంలో విషాదం అలుముకుంది.

# మంత్రి పొంగులేటి ఆదేశాలతో మియాపూర్ బస్సు పునరుద్ధరణ



2 లో...

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

- 14 కేజీల గంజాయి స్వాధీనం
- ఇరువురిపై కేసు నమోదు



2 లో...

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పక్క సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గంజాయి అక్రమంగా రవాణా అవుతున్నట్లు సమాచారం రావడంతో అన్నారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. అనుమనస్పదంగా కనిపించిన ఒక స్కార్పియో వాహనాన్ని సైతం తనిఖీ చేయగా యంపి 09సిబి 8646 నెంబర్ గల గ్రీన్ కలర్ స్కార్పియో కారులో సుమరు 14 కిలోల గంజాయి దొరికిందని పేర్కొన్నారు. అధిక డబ్బులకు ఆశపడి గంజాయిని ఒడిశా నుంచి హైదరాబాద్ కు అక్రమ రవాణా చేస్తున్నట్టు తెలిపారన్నారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కోమల్ బిస్వాస్, రమేష్ మోండాల్ లపై కేసు నమోదు చేసి, స్కార్పియో వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా గంజాయిని తరలించిన, అమ్మకాలు జరిపిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ఐ నాగుల్ మీరా, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి...)

తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా కొత్తగూడెంకు చెందిన వికలాంగుడు మల్లేశం గతంలో వికలాంగుల కోటా కింద ప్రభుత్వం ఇచ్చిన టెలిఫోనూత్ మంజూరు చేసారని, రానురాను సెల్ఫోన్ వాడకం పెరగడంతో తమ టెలిఫోన్ బూత్ మూతబడిందని, అదే ప్రదేశంలో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాని, కూరగాయల సముదాయంలో తనకు ఒక గదిని కేటాయించాలని దరఖాస్తులో కోరారు. అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీలోని గట్టాయిగూడెం గ్రామానికి చెందిన సూర్యకాంతమ్మ సర్వేనెంబర్ 712లో 12ఎకరాల 26 కుంటల సొంతపొలం ఉందని, ఆపొలంలో మున్సిపల్ అధికారులు రోడ్డు మంజూరు అయిందని, సొంత స్థలంలో రోడ్డు వేయడం పై చర్యలు తీసుకోవాలని దరఖాస్తులో కోరారు. వివిధ మండలాలకు చెందిన మరికొంతమంది బాధితులు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేసారు. స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మంత్రి పొంగులేటి ఆదేశాలతో మియాపూర్ బస్సు పునరుద్ధరణ

**చంద్రుగొండ, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం నుండి చంద్రుగొండ ఎర్రగుంట పెనుబల్లి మీదుగా మియాపూర్ కు వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు రెవెన్యూ మంత్రి బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో పునరుద్ధరించారు. మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకటరమణ, ద్రోణవల్లి చలపతిరావు అన్నపురెడ్డిపల్లి జిల్లా నాయకులు పర్స వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి సోమవారం మంత్రి పొంగిలేటిని ఆయన ఇంటి వద్ద కలుసుకొని కొత్తగూడెం నుంచి చంద్రుగొండ, ఎర్రగుంట పెనుబల్లి మీదుగా నడిచే మియాపూర్ బస్సును నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలియజేశారు. వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రీజినల్ మేనేజర్ తో మాట్లాడి బస్సును ఎందుకు తీసేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బస్సును పునరుద్ధరించాలని ఆదేశించారు. అధికారులు వెంటనే బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బస్సు తిరిగి ప్రారంభించడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, కృషిచేసిన నాయకులకు చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రాద్రిలో కార్తీకశోభ...





**భద్రాచలం, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి పుణ్యక్షేత్రంలో కార్తీకశోభ సంతరించుకుంది. కార్తీకమాసంలో వచ్చే తొలి సోమవారం కావడంతో మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పవిత్ర గోదావరి నదీతీరానికి చేరుకుని గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గోదావరి ఒడ్డున కార్తీకదీపాలను వెలిగించి వాటిని నదీ ప్రవాహంలో వదిలి గోదారమ్మకు పూజలు చేశారు. మహిళా భక్తులతో పాటు నవదంపతులు, అయ్యప్పదీక్షాపరులు పెద్ద ఎత్తున గోదావరి నదీతీరానికి చేరుకోవడంతో నదీతీరం భక్తులతో పులకించింది. కార్తీకమాసం సందర్భంగా మహిళలు, భక్తులు శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శివాలయంలో కార్తీక పూజలు నిర్వహించి దీపాలు ఆలయ ఆవరణలో వెలిగించి భక్తిని చాటుకున్నారు.

**శివాలయంలో కార్తీక పూజలు...**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శివాలయంలో మహిళలు, భక్తులు కార్తీకమాసంలో వచ్చే తొలి సోమవారం కావడంతో పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో స్వామివారికి అర్చకులు ప్రత్యేకంగా బస్మంతో అభిషేకం నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో సాయంత్రం 8 గంటలకు బ్రహ్మశ్రీ సన్యాసిశర్మనే కార్తీక పురాణ ప్రవచనం నిర్వహించారు. 6.30గంటలకు లలితా సహస్రనామం, 7 గంటలకు భద్రాచలం వాస్తవ్యులు లలితనే భక్తిసంగీత విభావరి, వరలక్ష్మి శిష్య బృందంతో నృత్యప్రదర్శన నిర్వహించారు. మహిళలు కార్తీకపూజల అనంతరం ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి పులకించిపోయారు..

**పవిత్రగోదావరిలో వైభవంగా నదీహారతి**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈవో రమాదేవి, అర్చకులు కార్తీకమాసంలో తొలి సోమవారం కావడంతో పవిత్ర గోదావరి నదీతీరంలో గోదారమ్మకు పదిహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ నదీహారతి కార్యక్రమానికి భక్తులు, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పెద్దసంఖ్యలో గోదావరి తీరానికి చేరుకుని హారతిని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రవీందర్, ఏవో భవానీకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, ఉద్యోగులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ ఉద్యమకారుల గర్జన సభ కు తరలిన పాల్వంచ ఉద్యమకారులు



**పాల్వంచ, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

ఈ నెల 3న వరంగల్ లో జరిగిన ఛలో వరంగల్ ఉద్యమకారుల గర్జన సభ కు పాల్వంచ ఉద్యమకారులు తరలివెళ్లారు. హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లో జరిగిన సభకు హాజరైన ఎమ్మెల్సీ ప్రో కోదండరాం ను పాల్వంచ ఉద్యమకారులు కలిసి రానున్న అసెంబ్లీ సీతాకాల సమావేశాలల్లో ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల హామీని నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారుల గర్జన సభ విజవంతం కావడం పట్ల పాల్వంచ ఉద్యమకారులు ఆనందం వ్యక్తం చేశారు. పాల్వంచ ఉద్యమకారులు సయ్యద్ రషీద్, బుడగం నాగేశ్వరావు, అబ్దుల్ నభి, ఎస్ డి టి యుసేన్, అకిరెడ్డి శ్రీను (రేగళ్ల శ్రీను ), బుడగం రవి పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం శిక్షణ



**ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈనెల 6న ప్రారంభం కానున్నంది. సోమవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబందించిన శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ కోట రవికుమార్, యంపిడిఓ దన్ సింగ్ లు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణకు మున్సిపాలిటీ నుండి 81, రూరల్ నుండి 139 ఎన్యూమరేటర్లు, అలాగే 22మంది సూపర్వైజర్లు హాజరు కావడం జరిగిందన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పొందుపరచబడిన అంశాలను ఆయన కుటుంబ సభ్యుల వద్ద నుండి తెలుసుకోని పూర్తిచేయాలని సూచించారు.

## బీసీ కులగణనను బీసీఈ తెగకు చెందిన ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలి

**ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్నందున బీసీఈ తెగకు చెందిన ముస్లిమ్ లు సద్వినియోగం చేసుకోవాలని ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కోరారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ (బిసి–ఈ) సర్టిఫికెట్ ఉన్నవారు ఇంటికి సర్వే కోసం వచ్చే అధికారులకు వారి కుటుంబంలో ఎవరికైనా బీసీ–ఈ సర్టిఫికెట్ ఉంటే చూపించాలని కోరారు. ఈ సర్వేకు మైనార్టీ, మజీద్, ముస్లింకమిటీ సభ్యులు సైతం సహకరించాలని కోరారు. ఆయా వార్డులో పరిధిలో ఉన్న బీసీ కులానికి చెందిన ముస్లిం మైనార్టీల వివరాలు తెలుసుకొని సర్వేకు వచ్చే అధికారులకు మజీద్, ముస్లిమ్ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైతం సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు.

## వివోఏ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**పాల్వంచ, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వివోఏల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం సాయంత్రం కొత్తగూడెంలో విఓఏల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పృథ్వీరాజ్, అధ్యక్షులుగా షేక్ షాహినా, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, గోపాల్, కోశాధికారిగా జున్ను సత్యనారాయణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలన్నారు. వివోఏ లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, వివోఏ లకు సీసీలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, వివోఏలకు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, పవన్, మోతిలాల్, భారతి, రమేష్, నాగేశ్వరరావు, భారతి, శివకుమారి, పాపారావు, సునీత, రేష్మ, బేబీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పురస్కార గ్రహీత బిఎన్ఆర్ కి పూర్వ విద్యార్థులు అభినందనలు

**బూర్గంపహాడ్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

గాడ్ సన్ హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ స్థాయిలో డాక్టరేట్ పురస్కారాన్ని హైదరాబాద్ లో ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్న బిఎన్నార్ కి బ్రిలియంట్ విద్యా సంస్థల పూర్వ విద్యార్థులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-2024 సంవత్సరానికి గానూ ప్రతిష్ఠాత్మకమైన ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు ను, 2024-25 సంవత్సరానికి గానూ ఉత్తమ ఉపాధ్యాయులుగా గురుబ్రహ్మ అవార్డును,జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా బంగారు నంది అవార్డు అందుకున్న బిఎన్ఆర్ నేడు అంతర్జాతీయస్థాయిలో



డాక్టరేట్ పురస్కారానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి తమ గురువు బిఎన్ఆర్ ని ఎంపిక చేయడం మాకెంతో సంతోషంగా ఉందని అన్నారు.బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక కీర్తి పతాకాన్ని రాష్ట్ర నలుమూలల ఎగురవేసిన ప్రముఖ విద్యా వక్త, విద్యా విశారద బియన్ఆర్ ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తూ విద్యారంగంలో విశేష కృషి చేసి విరామమెరుగని సారధిగా నిలిచారని కొనియాడారు. గత 30 సంవత్సరాలుగా విద్యార్థుల ఆలోచనలకు పూల బాట వేసి ఉన్నత శిఖరాలను అదిరోహించేలా తీర్చిదిద్దిన బిఎన్ఆర్ కి అభినందనలు తెలిపారు.అంతర్జాతీయ స్థాయిలో ఘనకీర్తిని పొంది అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డును ఎందరో అతిరథ మహారథుల చేతుల మీదుగా స్వీకరించిన బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బియన్ఆర్ ముమ్ముందు ఎన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని ఆనందిస్తూ ఆకాంక్షిస్తూన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ పూర్వ విద్యార్థులు నెమ్మికంటి రమేష్, ఇమ్మడి మనోజ్, గొల్లపూడి శ్రీ రామ్ ,సయ్యద్ ఆఫ్రోజ్ ఫాజిల్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలోని వ్యవసాయ మార్కెట్లో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.2024-25 సంవత్సరానికిగాను ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.7521 కేటాయించడం జరిగిందని తెలిపారు.అనంతరం 2లక్షల 85 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 9 మంది లబ్ది దారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఏడిఎ తాతా రావు, ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఎంపీడీవో జమునా రెడ్డి,జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షులు మహమూద్ ఖాన్,మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఎన్నికల హామీలు అమలు చేయాలి



**చంద్రుగొండ, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు గాదె లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం చంద్రుగొండ తహసిల్దార్ కార్యాలయం ఎదుట మలిదశ ఉద్యమకారులు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ అక్బర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇళ్లస్థలం ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలన్నారు. ఉద్యమకారులకు పింఛన్ స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చే విధంగా అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జాఫర్, ఉమర్ ,జాకీర్ , వెంకట్రావు, దుంప అర్జున్, తేజావత్ భీముడు తదితరులు పాల్గొన్నారు

# ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రావాలి

**-ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయండంలో ప్రభుత్వం విఫలం**

**-ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య**

**కొత్తగూడెం, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

ఎన్నికల సమయంలో, ఆ తర్వాత ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఆరోపించారు. ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్కులో చేపట్టనున్న మహాధర్నా




జయప్రదం చేయాలని కోరుతో జిల్లా వ్యాపిత ప్రచారం ముగుంచుకున్న అనంతరం స్థానికి ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. ఆటో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నపరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం పథకం వాళ్ళ మరింత కష్టాలఊబిలొకి నెట్టివేయబద్దమను, దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు.ఫ్రీ బస్సు పథకంతో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం అందించిలని, ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 15వేల ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమంకోసం సంక్షేమ చట్టం రూపొందించి అమలు చేయాలనీ 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్, ప్రమాద భీమా రూ.10లక్షలకు పెంచి సాధారణమరణాలకు కూడా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటారు వాహన చట్టాన్ని రద్దు చేయాలనీ థర్డ్ పార్టీ ఇన్సురంచె ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిస్కారం కోసం 5న హైద్రాబాదులో మహా ధర్నా చేపడుతున్నామని, ఆటో కార్మికులు సంఘాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో నాయకులు బత్తుల సత్యనారాయణ, అబ్బులు, ఎస్ డి పాషా, ఆరేల్లి కృష్ణ, దేశి, చింటూ, గోవర్ధన్, కన్ను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలకై ముఖాముఖీ



**ఇల్లందు, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు సోమవారం కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి కుమార్తె కు ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఇల్లందు ఏరియా ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసురాలుకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకున్నట్లు ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తరువాత అందరిని వైద్యపరీక్షలకు పంపించి అనంతరం నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్ ) జివి. మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సూపర్డెంట్ రామకృష్ణ, అపర్ణ, రత్నకుమార్ పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు నిరంతరం పోరాటం



**టేకులపల్లి, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి కాచనపల్లి అమరవీరుల ఆశయ సాధనకు నిరంతరం పోరాటాలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు జరుపుల సుందర్, టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి లు పిలుపునిచ్చారు. సోమవారం అమరవీరుల స్థూపం వద్ద నేతలు జెండా ఆవిష్కరించి, అమరవీరుల ఆశయ సాధనకు నిరంతరం పోరాటం చేద్దాం అని అమరవీలకు నాయకులు విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో భూస్వాములు, పెట్టుబడిదారులు పోవాలని, పేదల రాజ్యం రావాలని, వడ్డీ, నాగులకు వ్యతిరేకంగా అమరవీరులు పోరాడారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలబడి పోడు భూములు కొట్టించారని, పోడు భూములకు పట్టాలు కొరకు ఎన్నో పోరాటాలు చేసి పట్టాలు సాధించుకున్న చరిత్ర అమరవీరులకు ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో విద్యా, వైద్యం మంచినీరు, సాగునీరు, రోడ్లు అన్ని రకాల సౌకర్యాలు కావాలని ఎన్నో పోరాటాలు చేశారన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కావాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద, విష సంస్కృతిని ప్రతి పల్లెటూర్లో ప్రవేశించే విధంగా సామ్రాజవాదులకు మద్దతుగా ఉంటున్నారని ఆరోపించారు. కార్మికులు, కర్షకులు, రైతుల చట్టాలను తుంగలో తొక్కి కొత్త చట్టాలు ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది పెట్టేట్టు వ్యవహారం చేస్తుందని ఆరోపించారు. యువతి, యువకులను అశ్లీల సినిమాలు అనుమతులు ఇచ్చి మద్యం లైసెన్స్ లు ఇచ్చి యువతరాన్ని చెడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అమరవీరుల ఆశయ సాధన కోసం కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు, యువతి, యువకులు పోరాడడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు ఏనుటి నాగయ్య, బానోత్ లింగ, పాల్త్య సీతారాములు, సుడిగాలి వెంకన్న, బానోత్ జగ్గయ్య, కాశీరాం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 9న గిరిజన సమాఖ్య జిల్లా మహాసభ

**–అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**–గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి**

**–గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్**




*కొత్తగూడెం, నవంబర్ 4, ప్రజాజ్యోతి:*

ఏండ్లుగడుస్తున్నప్పటికీ అభివృద్ధికి, సంక్షేమానికి నోచుకోని గిరిజన తెగలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య (టిజిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం టిజిఎస్ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 35 లక్షలకు పైగా గిరిజనులు నివసిస్తున్నారని, వీరిని పాలకులు కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించుకొని, గద్దెనెక్కేందే తడవుగా గాలికి వదిలివేస్తున్నారని అన్నారు. గిరిజన తండాలు, గూడేల అభివృద్ధికోసం విడుదల చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు మళ్ళించుకొని మొండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు. గిరిజనులకు ఏర్పాటు చేసిన చట్టాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని, జనాభా ప్రాతిపదికన గిరిజనులకు అందాల్సిన ఫలాలు అందడంలేదన్నారు. జనాభా ప్రాతిపదికన పది శాతం రిజర్వేషన్ కల్పించాలని, బడ్జెట్టులో కేటాయింపులు పెంచి పూర్తిస్థాయిలో అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ఐటిడిఏని బలోపేతం చేయాలనీ డిమాండ్ చేశారు. నవంబర్ 9న జరిగే జిల్లా మహాసభలో సమస్యలపై చర్చి పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు భూక్యా పద్మవతి, భూక్య దస్రు, జర్పుల ఉపేందర్, వెంకట్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కెయూ అథ్లెటిక్స్ లో ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ



*కొత్తగూడెం, నవంబర్ 4, ప్రజాజ్యోతి:*

ఈ నెల 2, 3 తేదీల్లో ఖమ్మం నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన కాకతీయ యూనిర్సిటీ అథ్లెటిక్స్ పోటీలో తమ విద్యార్దులు పలు విభాగాల్లో రెండు బంగారు , ఒక రజత పతాకాన్ని సాధించినట్లు ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ 500 మీటర్ల , 1500 మీటర్ల పరుగు పందెం , రెండు విభాగంలలో బంగారు పతకం సాదించగా, బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ ప్రేమ్ కుమార్ 10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతి రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా తెలిపారు . ఈ సందర్భముగా సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫలించిన కాంట్రాక్టు కార్మికుల కల





**–భూపతి అప్పారావు**

**–మేటర్నిటీ బెన్ఫిట్ లీవ్ జీతపు చెక్కుల అందజేసిన సింగరేణి సంస్థ**

**–సింగరేణి సంస్థ ఒక ఆదర్శ పరిశ్రమ**

*కొత్తగూడెం, నవంబర్ 4, ప్రజాజ్యోతి:*

ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికుల కల ఫలించిదని అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి భూపతి అప్పారావు అన్నారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో 9 మంది కాంట్రాక్టు మహిళా కార్మికులకు సంబదించిన 180 రోజుల మేటర్నిటీ బెన్ఫిట్ లీవ్ జీతపు చెక్కులను సింగరేణి యాజమాన్యం అందజేశారన్నారు. దేశం మొత్తంలో పిబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీలో మేటర్నిటీ లీవులు కాంట్రాక్టు కార్మికులకు మంజూరు చేసి సింగరేణి సంస్థ ఒక ఆదర్శ పరిశ్రమగా నిలిచిందన్నారు. 2018 మే 31వ తేది అప్పటి సింగరేణి సి&ఎండి శ్రీధర్ బాబు సమక్షంలో సింగరేణి భవన్ లో అఖిల భారతీయ సఫాయి కర్మచారి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రెండు సంవత్సరాల తరువాత 2020వ సంవత్సరంలో ఒకే మహిళా కార్మికురాలికి మాత్రమే లబ్ది చేకూరిందని మిగతా వారిని పరిగణలోకి తీసుకోలేదన్నారు. మొత్తంగా 14 మంది కాంట్రాక్టు కార్మికులకోసం మళ్ళీ ఉద్యమించామని మేటర్నిటీ బెన్ఫిట్ చట్టం 1963 ప్రకారం ప్రైవేట్ సంస్థల్లో విధులు నిర్వహించే వారికీ చెందవలసిన ఫలాలు వారికి అందేలా కృషిచేశామని ఈ విషయం పై జాతీయ లేబర్ కమిషనర్ ఢిల్లీ వారి దృష్టికి తీస్కొని వెళ్లడం జరిగిందన్నారు. ఉద్యమ ఫలితంగా జాతీయ లేబర్ కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రైవేట్ సంస్థలలో విధులు నిర్వహించే వారికి అందవలసిన నిధులను వెంటనే చెల్లించాలని కమీషనర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ ఉత్తర్వుల ద్వారా మిగిలిన 14 మంది కార్మికులకుగాను 9 మందికి (లబ్ది చేకూరిన అభ్యర్థులు) సింగంపల్లి గాయత్రి, భూక్యా జ్యోతి, భూక్యా లిఖితశ్రీ, ములుగు దుర్గా భవాని, జీలకర్ర సింధు, వెంగళ కావాలి, ఏండి అక్బరున్నిసా బేగం, లక్ష్మి భవాని, చైతన్య వీరికి సోమవారం మేటర్నిటీ బెన్ఫిట్ సెలవు జీతపు చెక్కులను అందజేశారన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన మిగతా వారికి వచ్చే 2 నెలల్లో చెక్కులను అందజేయడం జరుగుతుందని పర్సనల్ డిపార్ట్మెంట్ డిప్యూటీ జీఎం(సివిల్) రాజశేఖర్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సిఏంఓ పి సుజాత, టి.రాజశేఖర్ (డి.జి.ఎం) సివిల్, వరప్రసాద్ (డి.జి.ఎం) పర్సనల్, ఎస్వి రమణ మూర్తి, ఎస్. పీతాంబరం, ఏం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



*చంద్రుగొండ, నవంబర్ 4, ప్రజా జ్యోతి:*

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ మూడు బాలాజీ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం చంద్రుగొండ తహసిల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగులకు ఐదు శాతం ఇల్లు కేటాయించాలని, ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ప్రోద్బలం లేకుండా అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.

# పోయిన మొబైల్ ఫోన్ అప్పగింత



*టేకులపల్లి, నవంబర్ 4, ప్రజాజ్యోతి :*

టేకులపల్లి మండలంలోని బి. కాలనీ తండాకు చెందిన జాటోత్ సుభాష్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం శనివారం టేకులపల్లి సంతలో పోగొట్టుకున్నాడు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల వెబ్ సైట్ సిఈఐఆర్ పోస్టల్ ద్వారా ఫోను టాప్ చేసి సోమవారం పోలీస్ స్టేషన్లో బాధితుడికి అప్పగించిన టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4, ప్రజా జ్యోతి*




కొత్తగూడెం కలెక్టరేట్ నవంబర్ 4 ప్రజా జ్యోతిరైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు అందజేశారు, అనంతరం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిచ్చెల రంగారెడ్డి, ఉపాధ్యక్షులు గుమ్మడి నర్సయ్యులు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు పండిస్తే ఆ పంటలు చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ప్రభుత్వమే రైతన్న పంటలను నేరుగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు, రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు సీసీ కేంద్రాల వద్ద అదేవిధంగా అక్కడక్కడ జరిగిన సభలలో రైతులను ఆదుకుంటామని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రైతుల కోసమే తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని ధ్వజమెత్తారు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే స్వామినాథన్ కమిటీ సిఫారసుల సూచనల ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, పత్తి కింటాకు 18,500, వరి క్వింటాకు 3500, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న పంటలకు క్వింటాకు 35000 ప్రకటించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, నాయకులు నూప భాస్కర్, కల్లూరి కిషోర్, వెంకన్న, నిమ్మల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు







### –బాల బాలికల టీం ఛాంపియన్‌షిప్ హైదరాబాద్

**కొత్తగూడెం, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందకై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు సోమ వారం రాత్రి ముగిశాయి. టీం ఛాంపియన్షిప్ మరియు వ్యక్తిగత అంశాలలో జరిగిన ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. టీం ఛాంపియన్షిప్ విభాగంలో హైదరాబాద్ బాలబాలికల జట్లు అద్భుతమైన ప్రతిభను కనబరిచి టీం ఛాంపియన్లుగా నిలిచారు. ద్వితీయ స్థానంలో రంగారెడ్డి బాలబాలికల జట్లు నిలవగా బాలికల టీం ఛాంపియన్షిప్ లో తృతీయ స్థానాన్ని ఆతిద్య ఖమ్మం జట్టు నిలువగా, బాలుర విభాగంలో టీం ఛాంపియన్షిప్ విభాగంలో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది.. వ్యక్తిగత బాలుర సింగిల్స్ విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్ దేవ్ ప్రథమ స్థానం సాధించగా తరుణ్ ద్వితీయ స్థానం సాధించాడు తృతీయ స్థానాన్ని రంగారెడ్డికి చెందిన అరూష్‌రెడ్డి సాధించాడు. బాలికల వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో హైదరాబాద్కు చెందిన శశిరిత ప్రథమ శ్రేష్టా రెడ్డి ద్వితీయ చైత్రారెడ్డి ద్వితీయ స్థానం సాధించారు సోమ వారం రాత్రి జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి ఎం పరంధామరెడ్డి విశిష్ట అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వరా చారి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీల పరిశీలకులు మామిడి సంతోష్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ పామర్తి శ్రీనివాస్, సుధీర్, మంజుల, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ సాయికి ఎంపికైన బాల బాలికల వివరాలు

బాలుర విభాగంలో హైదరాబాద్కు చెందిన జతిన్దేవ్,తరుణ్, దేవాన్స్ సింగ్, రిషబ్ సింగ్ రంగారెడ్డికి చెందిన ఆరుష్ రెడ్డి స్టాండ్ బైలుగా కార్తీక్ తేజ రంగారెడ్డి పి జ్వలిత్ ఖమ్మం ఎంపిక య్యారు . బాలికల విభాగంలో హైదరాబాద్కు చెందిన డి సుశ్రీత సి శ్రేష్ట రెడ్డి డి చైతరారెడ్డిలు ఎంపికవగా వై అవని రెడ్డి కరీంనగర్ సంగారెడ్డికి చెందిన సిరి చందన ఎంపికకాగా స్టాండ్ బైలుగా ఖమ్మం కు చెందిన నవ్య శ్రీ, ధరణి లు ఎంపికయ్యారు.

## భస్మాలంకరణ రూపంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి

**భద్రాచలం టౌన్ ,నవంబర్ 4, ప్రజా జ్యోతి:**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి అనుబంధ దేవాలయం అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భస్మాలంకరణ రూపంలో దర్శనమిచ్చారు.కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు పోటెత్తారు. మొదటిగా భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానం ఆనమాచరించి, అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో కార్తీక దీపం వత్తులు వెలిగించి స్వామివారికి అభిషేకాలు, అర్చన జరిపించారు.సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలో భాగంగా ప్రధమంగా బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ వేద పండితుల వారిచే 3 వ రోజు కార్తీక పురాణ ప్రవచనం, లలితా సహస్రనామ పారాయణం,శ్రీపతి వాణి శ్రీరామ్ భక్తి సంగీతం, అనంతరం అభినవ నాట్య కళానిలయం వారిచే కూచిపూడి నృత్యం కార్యక్రమాలు నిర్వహించారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**–రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ రూరల్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని అనుశ్రీ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్ లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నదని, 2024–25వ సంవత్సరంలో పత్తి క్వింటాలుకు రూ.7521లు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేస్తున్నదన్నారు. పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై. వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, ఎస్ కె చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వనవాసీ నిలయంకు రెండు క్వింటాళ్ళ బియ్యం వితరణ




**చర్ల, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు చిల్లంచర్ల విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి అనంతలక్ష్మి, కుమారులు – కోడల్లు కోటేశ్వరరావు – సౌబాగ్య అనంతలక్ష్మి, సాయి – సబిత, కుమార్తె విజయలక్మి – శివప్రసాద్ దంపతులు రెండు క్వింటాల్ల బియ్యం, విద్యార్ధులకు ఒకపూట భోజనం, స్వీట్స్, పండ్లను అందచేసారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా వారు ఈ వితరణను వనవాసీ కమిటీ సభ్యులకు అందచేసారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బివిఎస్ నర్సింహారావు, చిల్లంచర్ల కోటేశ్వరరావు, గొంది శోభన్ బాబు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాం లక్ష్మణ్, గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి: జడ్పీ సీఈవో చంద్రశేఖర్

**చంద్రుగొండ, నవంబర్ 4, ప్రజా జ్యోతి:**

ఈనెల 6 నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా చేయాలని జెడ్పీ సీఈవో అశ్వరావుపేట నియోజకవర్గ సమగ్ర కుటుంబ సర్వే నోడల్ అధికారి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పీ సీఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలో 58 గ్రామాలు ఉండగా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలని, ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సర్వే చేపట్టాలన్నారు. 6, 7, 8 తేదీల్లో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల నిర్ధారణ చేపట్టడం జరుగుతుందని తర్వాతనే కుటుంబాల సర్వే చేస్తామన్నారు. రోజుకి 10 ఇండ్లు మాత్రమే సర్వే చేయాలని, మొత్తం మూడు వారాలు సర్వే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈ ఈ సర్వేకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంఈఓ ఎం సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ ఎల్ ప్రసన్న మండల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులు ఆందోళన**




**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4, ప్రజాజ్యోతి**

ప్రమోషన్ పొందిన అంగన్వాడి టీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలని, హెల్పర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు, అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ పార్టీలకు పలువురు నాయకులు అందజేశారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి దానిని అమలు చేయకపోవడం వలన చేయవలసి వస్తుందని అన్నారు, అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అబద్ధాలు చెప్తూతో ప్రచారం నిర్వహిస్తున్నారని విమర్శించారు, ఇప్పటికైనా మోసపూరిత మాటలు పక్కనపెట్టి అంగన్వాడీ టీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలని హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో వారి పక్షాన సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి, సూరమ్మ, భాను, సావిత్రి పాల్గొన్నారు.

## రూ. 3 కోట్ల గంజాయి దహనం చేసిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు

**భద్రాచలం టౌన్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**



భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో నిల్వగల 1186 కేజీల రూ.3 కోట్ల రూపాయలు విలువ చేసే గంజాయిని సోమవారం దహనం చేశారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు కేసుల్లో పట్టుబడిన గంజాయిని ఏ డబ్ల్యు ఎస్ కన్సల్టింగ్ లిమిటెడ్ గోపాల్ పేట్ దహన కేంద్రంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి ,భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీం ఉన్నిసా పాల్గొన్నారు.

# ఐకెపి విఓఏ సమస్యలపై ధర్నా చేపట్టిన సిఐటియు

### సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధా కుమారి




**చర్ల, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

చర్ల మండల కేంద్రంలో ఐకెపి వివో ఏలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు పిలుపుమేరకు చర్ల ఐకెపి ఆఫీస్ ముందు వివో ఏలు ధర్నా చేపట్టి, ఈ ధర్నాలో సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధ కుమారి పాల్గొని మాట్లాడుతూ ఐకెపి వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి, అర్హత కలిగిన వివోఏలకు సీసీలుగా ప్రమోషన్ కల్పించాలి, చిన్న సంఘాల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26000/– ఇరవై ఆరు వేల రూపాయలు చెల్లించాలని, సాధారణ ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు సౌకర్యం కల్పించాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రతి నెల, నెల వివోఏ వ్యక్తిగత ఖాతాలో గౌరవేతనం చెల్లించాలని, శ్రీనిధి రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలను టార్గెట్ లతో వివో ఏలను వేధించరాదని, ప్రభుత్వ స్కీములకు బడ్జెట్ పెంచాలని, శ్రీనిధి బ్యాంకు ద్వారా ప్రతి గ్రామ సంఘంలో పనిచేస్తున్న వివోఏలకు 5000 రూపాయలు జీతం చెల్లించాలని, ప్రతి వివోఏకి హెల్త్ కార్డులు ఇవ్వాలని, శ్రీనిధి ట్యాబ్ లను తీసివేసి, ప్రతి ఒక్క గ్రామ సంఘాలకు ల్యాబ్ ట్యాబ్ కేటాయించాలని, ప్రభుత్వమే ప్రతి గ్రామ సంఘానికి ఇంటర్నెట్ కలెక్షన్ కల్పించాలని, యాప్ లలో వెర్షన్ మార్చవద్దని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో వివో ఏల పని భారాన్ని తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ, ఐకెపి ఎపిఎం అందుబాటులో లేనందున, చర్ల మండల గౌతమి మండల సమైక్య అధ్యక్షురాలకు, అకౌంటెంట్ మల్లయ్యకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం చర్ల మండలం వివోఏ సంఘం సిఐటియు యూనియన్ అందజేశారు. వినతిపత్రం తీసుకున్న మండల సమైక్య అధ్యక్షురాలు మాట్లాడుతూ వివోఏ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రాధాకుమారి, వివోఏ ల సంఘం అధ్యక్షురాలు రాధ, సెక్రెటరీ మీనా, కమిటీ సభ్యులు కృష్ణవేణి, సుమ, ఈశ్వరి, రవి, కొమరయ్య, సత్తి బాబు, అరుణ, సౌజన్య, ఉమా, జయమ్మ, కృష్ణకుమారి, విజయ కుమారి, కుమారి, రత్నకుమారి, డి.నాగమణి, ఎస్. సంధ్య, N.నానమ్మ,S. విశాల,T. సరోజిని, G. ఇందిరా, B. దుర్గా భవాని, దుర్గా అర్జున్ రావు, సుధా, ఆదిలక్ష్మి ,వసంత పాల్గొన్నారు.

## పశువుల వల్ల జరిగే ప్రమాదంలో అరికడదాం..

### జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



**జూలూరుపాడు, నవంబర్ 4, ప్రజాజ్యోతి**

పశువుల వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని, అందుకుగాను పశువులు కలిగి ఉన్న రైతులందరూ సహకరించాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోరారు.జూలూరుపాడు మండల కేంద్రంలో బర్రెలకు, ఆవులకు, ఎద్దులకు,కొమ్ములకు జూలూరూపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేన రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తో కలిసి రాత్రి సమయాల్లో పశువులు వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టేందుకుగాను వాటి కొమ్ములకు రేడియం స్టికర్స్ అతికించడం జరిగింది.రాత్రి వేళల్లో బర్రెలు, ఆవులు మరియు ఎద్దులును రోడ్ల మీద వదిలేయడం వలన రోడ్డు మీద ప్రయాణించే వాహనదారులకు ఈ పశువులు కనిపించక వాటిని వచ్చి సడెన్ గాఢీకొట్టడం వలన వాహనదారులు గాయాల పాలవుతున్నారు మరియు చనిపోవడం జరుగుతుంది అదే విధంగా పెద్ద పెద్ద వాహనాలు ఢీ కొట్టడంతో పశువులు కూడా చనిపోయి రైతులకు ఆర్థికంగా ఈబంది పడుతున్నారు కావున రాత్రి వేళల్లో రోడ్డు మీద పశువులు వాహన దారులకు కనిపించే విధంగా ఈ రోజు జూలూరుపాడు మండల కేంద్రంలో పశువులకు రేడియం స్టిక్కర్స్ అతికించడం జరిగింది.కావున జూలూరుపాడు ప్రజలు అందరు ఆవులు, గేదెలు కలిగివున్న రైతులందరూ మీ పశువులకు రేడియమ్ తో కూడిన పెయింట్ గాని స్టిక్కర్ అతికించుకోవాలి మరియు రాత్రి వేళల్లో పశువులను రోడ్డు మీద వదలకూడదు ఎవరేనా రోడ్డు మీద వదిలి వాటి వల్ల వాహనదారులకు ప్రమాదం జరిగినట్లుఐతే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడుతుంది అని తెలియజేయడం జరిగింది.

## ప్రాథమిక పాఠశాల నిర్మాణం చేపట్టాలి

### ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం అధికారికి వినతి పత్రం



**చర్ల, నవంబర్ 4, ప్రజా జ్యోతి:**

చర్ల మండల కేంద్రంలో రాజయ్య నగర్, క్రాంతి పురం గ్రామాలలో ఉన్నటువంటి ఆదివాసి పిల్లలకు ప్రాథమిక పాఠశాల నిర్మాణం చేసి విద్య హక్కు కల్పించాలని మూల ఆదివాసి గిరిజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఆంధ్రయ్య డిమాండ్ చేశారు. సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ గ్రామాలలో ఉన్న మూలఆదివాసి పిల్లలు. గత 30 సంవత్సరాల నుండి రాజయ్య నగర్, క్రాంతిపురం గ్రామాలలో వలస వచ్చి ఉంటున్న ఆదివాసులు. ఈ గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ గ్రామాలలో విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి చదవలేక, విద్యార్థులు అనేక రకాల ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రధాన రహదారిపై కుక్కలు, అడవి పందులు, వివిధ రకాల జంతువుల ద్వారా ఇబ్బందులకు దాడులకు గురవుతున్నందున, విద్యార్థులను తల్లిదండ్రులు బడికి పంపించడం లేదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాంది పలికేలాగా, అధికారులు పెద్ద మనసుతో అర్థం చేసుకొని, ఈ రెండు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని, ఆదివాసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తోడ్పాటు చేయూత ను ఇవ్వాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండును పాఠశాల ఏర్పాటుకు తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆదివాసి విద్యార్థులకు వద్దకు బడి, చదువు చేరేవరకు పోరాటాలు చేపడతామని మూల ఆదివాసుల సంఘం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బాయమ్మ ,రమేష్, జమున, విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ, గురుకుల విద్యార్థులు బయటకు రాకుండా చూడాలి

### –అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు
### –గిరిజన దర్బార్ లో ఏపీవో డేవిడ్ రాజ్




**భద్రాచలం, నవంబర్ 4, ప్రజాజ్యోతి:**

గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకులం, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులను బయటకు రానీయకుండా చూడాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత ఉపాధ్యాయులు, వార్డెన్లకు సూచించారు. వాతావరణ మార్పు వల్ల ఉదయం పొగమంచు ప్రభావంతో విషపూరిత క్రిమికీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున పిల్లలను బయటకు రానీయకుండా చూడాలన్నారు. సోమవారం ఐటీడీఏలో గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజన గ్రామాల నుంచి గిరిజనులు తీసుకువచ్చిన అర్జీలను ఏపీవో స్వీకరించి తన పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపి పరిష్కరించేలా చూడాలన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే నిరుపేద గిరిజన కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే ఐటీడీఏ లక్ష్యమన్నారు. ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థికసాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనదర్బార్ లో వచ్చిన అర్జీలు ఆన్లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎసీపీ రవీంద్రనాథ్, ఎస్వో భాస్కరన్, డీటీఆర్వో ఎస్ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యాన అధికారి ఉదయకుమార్ సీవీటీజీ అధికారి మణిదర్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఏపీలో పవర్ ఏఈ మునీర్పాషా ఆర్సీ గురుకులం పర్యవేక్షకుడు నరేందర్, డీడీ. పమీలబాయ్ మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ సౌమ్య, ప్రసాద్, భద్రమ్మ, జయరాజ్, వివధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మద్యపానం పై అనంతోగు గ్రామ మహిళాలు ఆగ్రహం



**ఆళ్ళపల్లి, నవంబర్4, ప్రజాజ్యోతి**

మద్యపానంతో విసుకు చెందిన మహిళలు తమ ఆగ్రహంతో నడుం బిగించిన అనంతోగు మహిళలు ఆవేదన వర్ణనాతీతం ఉంది. తమ గ్రామంలో ఎవరైనా పురుషులు గాని మహిళలు మద్యపానం అమ్మిన మత్తు పదార్థాలు సరఫరా చేసిన త్రీవ పరిణామాలు ఉంటాయని గ్రామస్తులు మూకుముడిగా తీర్మానం చేశారు. ఈ తీర్మానానికి గ్రామంలో మహిళలంతా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తు కాలంలో మద్యపానం, మత్తు పదార్థాల ప్రభావం పురుషులు, యువకులపై మరియు విద్యార్థులపై పడే ప్రమాదం ఉండడంతో మహిళలు అంతా ఒక నిర్ణయం తీసుకుని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ తీర్మానాన్ని ఎవరైనా ఉల్లంఘించిన మద్దతు తెలిపిన వ్యక్తులపై గ్రామ కమిటీ తీసుకునే నిర్ణయానికి లోబడి ఉండాలని ఓ ప్రకటనలో హెచ్చరికలు గ్రామస్తులు జారీ చేశారు. దీనికి గ్రామస్తులంతా ఏకగ్రీవంతో అంగీకారం తెలిపేరు .అనంతోగు గ్రామ మహిళలు తీసుకునే నిర్ణయంపై ఇతర మండలాలు మహిళా సంఘాలు మద్దతు ప్రకటించడం వీరు తీసుకునే నిర్ణయానికి ఆజ్యం పోసింది. ఈ కార్యక్రమం లో మాజీ.ఎంపిపి మంజు భార్గవి. సమ్మక్క. రాంబాయి. సరోజినీ. ఉమా. లలితా. కళావతి. కళ్యాణి. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.50వేల వితరణ



**భద్రాచలం, నవంబర్ 4 ప్రజాజ్యోతి:**

భద్రాచలం కొత్త మార్కెట్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చికెన్ మార్కెట్ దుకాణదారులు సోమవారం రూ.50వేలను ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ కు అందజేశారు. ఇటీవల ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ ఆ ప్రాంతంలో దుకాణదారులకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడంతో మార్కెట్లో దుకాణదారులందరూ కలిసి ఈ నగదును ఆయనకు అందజేశారు. దీంతో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ దుకాణదారులను అభినందించారు.

# నూతన ప్రెస్ క్లబ్ భవనం ప్రారంభోత్సవం...

### నిస్సహాయకుల వాణి వినిపించేది జర్నలిస్టులే.

### టి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు.



**ములకలపల్లి, నవంబర్ 4, ప్రజాజ్యోతి:** సమాజంలో నిరుపేదలు, నిస్సహాయకుల వాణి బయట ప్రపంచానికి వినిపించి అండగా నికిచేది జర్నలిస్టులేఅని టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ములకలపల్లిలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఆయన మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాయితీతో అవినీతికి వ్యతిరేకంగా కథనాలు రాసి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నిలవాలన్నారు. నిస్సహాయకులకు న్యాయం జరగాలంటే జర్నలిస్టులు నిష్పక్షపాతంగా పనిచేయాలని గుర్తుచేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టి ఎన్ ఆర్ ట్రస్ట్ ద్వారా ములకలపల్లితో పాటు చుట్టుపక్కల మండలాలకు ట్రస్టు ద్వారా చేస్తున్న సేవాకార్యక్రమాలను కొనియాడారు. ప్రజాసమస్యల పై పోరాడే జర్నలిస్టులను గుర్తించి, ప్రెస్ క్లబ్ భవనానికి రూ 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి మాట్లాడుతూ క్లబ్ నిర్మాణానికి సహకరించిన టి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావుతోపాటు దాతలకుధాన్యావాదాలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావుతో పాటు మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులను ఇమంది ఉదయ్ కుమార్, చంద్ర నరసింహారావు, జనముల రమేష్, లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు నరాటి ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్రావు, ములకలపల్లి, దమ్మపేట మాజీ జెడ్పిటిసిలు బత్తుల అంజి, పైడి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు,సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, ఊకే రవి, సోయం బాబురావు, పేటేటి నర్సింహారావు, అడపా నాగేశ్వరరావు, తాండ్ర రాంబాబు, తాండ్ర కృపాకర్, పువ్వాళ్ల మంగపతి, ఊకంటి రవికుమార్, శెనగపాటి సీతారాములు, సీనియర్ పాత్రికేయులు ఎండి ఉస్మాన్ ఖాన్, పాల్వంచ, దమ్మపేట, అశ్వారావుపేట, జర్నలిస్టులు సుభాని, కొండలరావు, వెంకటరెడ్డి, రాఘవేంద్రరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు పువ్వాళ్ల శ్రీనివాసరావు, బండారు శివ, ముదిగొండ శ్రీనివాసరావు, అయితా శేషగిరిరావు, బషీర్, మడివి రాము, ఇనుకుర్తి రాము, రాజేందర్, గరికే యాదగిరి, ఈశ్వర్, మేకల సునీల్, కృష్ణమాచారి, పవన్, రామకృష్ణ, సాగర్, సుభాష్ పాల్గొన్నారు.

# బంజారా జాతి బిడ్డల విజ్ఞప్తి పరిశీలించాలి

### సంస్కృతి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకోవాలి

### లంబాడి మాతృభాష ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి



**టేకులపల్లి, నవంబర్ 4, ప్రజాజ్యోతి:** సంస్కృతి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకొని, లంబాడీల మాతృభాష ను (గోర్ బోలిని) భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని ఏజెన్సీ పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో 18 కోట్ల మంది లంబాడి జాతి బిడ్డలు మాట్లాడే గోర్ బొలిని వారి యొక్క స్థితిగతులను, సంస్కృత సంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని జాతీయ భాషగా గుర్తించాలని అలాగే లంబాడీల (గోర్ బోలి) అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా కులగణన ఇంటింటి సర్వేలో భాగంగా అప్లికేషన్ ఫామ్ లో సీరియల్ నెంబర్ 10లో మాతృభాష లంబాడి పక్కన ( గోర్ బొలి ) అని నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్కగిరిజన బంజారా జాతి బిడ్డలకు విజ్ఞప్తి చేశారు.

# బిజెపి క్రియాశీల సభ్యత్వం వేగవంతం బైరెడ్డి



**చర్ల, నవంబర్ 4, ప్రజా జ్యోతి:** చర్ల మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాలలో బిజెపి సభ్యత్వ ప్రక్రియ వేగవంతం చేయాలని చర్ల మండల అధ్యక్షులు నక్క కన్నారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చర్ల మండలంలో బిజెపి పార్టీ సభ్యత్వాన్ని వేగవంతంగా చేపట్టాలని, ప్రతి బూతు నుండి 200సభ్యత్వాలు బూతు అధ్యక్షుల సహకారంతో చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లోకనాథం, రత్తయ్య, రామచందర్రావు, రమణ, సమ్మయ్య ,రెడ్డి ,గోపి సుబ్బారావు, పోడియం జోగారావు, రాజు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అధికారులకు సహకరించండి

### చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి



**చర్ల, నవంబర్ 4, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమం విజయవంతం చేయడానికి వస్తున్న అధికారులకు మండలంలో ఉన్న ప్రతి గ్రామ కార్యకర్తలు, మండల నాయకులు అందరు సహకరించి, ఎన్రోల్మెంట్ ఆఫీసర్ కి సహాయ సహకారాలు అందించాలని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశను సారం, చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి కార్యకర్తను నాయకులకు ఆదేశాలు జారీ చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ప్రతి కార్యకర్త నాయకులు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ రైతు కాంగ్రెస్ అధ్యక్షులు ఇందల గోపాల బుచ్చిబాబు, ఇరప శ్రీనివాసరావు, చింతయ్య, పటేల్ వెంకటేశ్వర్లు, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4, ప్రజాజ్యోతి** అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం పాల్వంచ మండలంలో జరిగింది, ఎందుకు సంబంధించిన వివరాలు పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి, పాల్వంచ మండల పేరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన కోరేం సత్యం(45) మద్యానికి బానిసై గత కొంతకాలం నుండి భార్య ఆదిలక్ష్మితో తరచూ ఘర్షణ పడుతుండేవాడు, మృతుని భార్య ఆదిలక్ష్మి ఒక శుభకార్యానికి మణుగూరు వెళ్ళగా రంగాపురం గ్రామ శివారులో గల కిన్నెరసాని వాగు వద్ద సత్యం మృతదేహం అటుగా వెళ్తున్న వారికి కనిపించడంతో ఈ సమాచారాన్ని రూరల్ పోలీసులకు తెలిపారు, సంఘటన సారానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, సత్యం మృతి చెందిన మణుగూరు కి వెళ్లిన మృతుని భార్య ఆదిలక్ష్మికి తెలియజేశారు, తన భర్త గత కొంతకాలం నుండి మద్యానికి బానిసై సరస్సు ఘర్షణ పడుతుండేవాడని, అయితే తన భర్త మద్యం సేవించి మృతి చెందాడ, లేక వాగు దాటుతుండగా కాలుజారి వాగులో పడే మృతి చెందాడ అని, అనుమానం వ్యక్తం చేస్తూ ఆదిలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది, ఏ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# అమరత్వం రమణీయమైనది

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



**టేకులపల్లి, నవంబర్ 04, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని నైన్త్ మైల్ తండలో నిర్వహించిన అమరవీరుల వర్ధంతి సభలో పేద ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వీరుల మరణం రమణీయమైనదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లానాయకులు భూక్య హర్జ,ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోతు రామచందర్ లు తెలుపుతూ ఎర్రజెండాను ఆవిష్కరించారు. సోమవారం వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం తమ జీవితాన్ని అంకితం చేసి అమరత్వం పొందిన వారి మరణం రమణీయమైనదని వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు వెళ్లిన రోజే వారికి అసలైన నివాళి అర్పించడం అని వారు అన్నారు.నేటి బిజెపి ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ విధిస్తూ ప్రజా నాయకులు పై ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ ప్రజాకంటక పాలన చేస్తుందని ఆరోపించారు.ప్రశ్నించే గొంతులను నిర్బంధిస్తూ తమ పాసింజర్నిచాటుకుంటున్నారని వారు ఆరోపించారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ప్రజాస్వామిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మంగీలాలు, మాంజా,బాలు తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ టౌన్ అధ్యక్షుడిగా దేశ్ కార్తీక్



**భద్రాచలం టౌన్, నవంబర్ 4, ప్రజాజ్యోతి:** భద్రాచలం పట్టణ సేవాదళ్ అధ్యక్షుడిగా దేశ్ కార్తీక్ ను నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య నియామక పత్రాన్ని దేశ్ కార్తీక్ కు అందజేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ సమావేశంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదూమూరి దయాకర్, జిల్లా అధ్యక్షుడు కేశబోయిన నరసింహారావు సమక్షంలో దేశ్ కార్తీక్ కు పోదెం వీరయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన కార్తీక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను నాకు ఇచ్చిన రాష్ట్ర, జిల్లా, నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో పూర్వవైభవం తీసుకొస్తానని తెలిపారు.